నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
12 మే
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# ప్రలోభాలతో ఎర..!!










- నియోజకవర్గంలో జోరుగా నగదు, మద్యం పంపిణీ
- కోట్లు ఖర్చు చేస్తున్న పార్టీలు

**మంగళగిరి,మేజర్ న్యూస్**

పోలింగ్ సమయం దగ్గర పడుతోంది.మరో ఒక్క రోజులో ఓట్లు వేసేందుకు ఓటర్లు సిద్ధపడుతున్నారు. నియోజకవర్గంలో శనివారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగిసింది.అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రలోభాలకు తెరలేపారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనయుడు నారా లోకేష్ మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీలో ఉండటంతో ప్రలోభాల వ్యవహారంతో మరింతగా వేడెక్కింది.ఈ నియోజకవర్గం నుంచి మొత్తం 40 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అయితే ప్రధాన పోటీ అధికార వైసిపి అభ్యర్థి మురుగుడు లావణ్య, టిడిపి నారా లోకేష్ మధ్యనే నెలకుంది.కీలక సామాజిక వర్గాల ఓటర్లు%ొ%ఉండి నియోజకవర్గంలో 286 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 2,92,432 మంది ఓటర్లు ఉన్నారు.పురుషుల ఓటర్లు 1,40,660 మంది, మహిళల ఓటర్లు 1,51,759 మంది ఉన్నారు.పురుషుల ఓట్ల కంటే మహిళల ఓట్లు 11,099మంది ఉన్నారు.ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ బలాబలాలను బేరీజు వేసుకుంటూ ఓటింగ్ తగ్గేచోట డబ్బులను పంచే ఏర్పాట్లు చేసేశారు.ఈ నియోజకవర్గంలో అన్నింటిలోనూ మహిళా గ్రూపులు అన్నింటికి రూ.10 నుంచి రూ.12 వేలు చొప్పున పంపిణీ పూర్తి చేశారు.మిగతా ప్రాంతాల్లో కుల సంఘాలకు ఓట్ల సంఖ్యను బట్టి రూ.3 నుంచి రూ.6 లక్షలు వెదజల్లుతున్నారు.ఇదంతా తెల్లవారుజాము నుంచి ఇంటింటికి సాగుతోంది. మరికొన్ని చోట్ల మిగతా పార్టీలు కన్ను కప్పి సాయంత్రం వేళ పూర్తి చేస్తున్నారు.ఎన్నికల సంఘం అధికారులు, పోలీసుల నిఘా వర్గాలు కంట పడకుండా మరి పంపిణీ పాత్ర పోషించేందుకు కొందరు స్పెషల్‌గా పని చేస్తున్నారు. పోలింగ్‌కు ముందుగా ఈ పంపిణీ తతంగం పూర్తి చేసి పోలింగ్ రోజు నగదు పొందినవారంతా పోలింగ్ కేంద్రాలకు వెళ్లేలా స్కెచ్ చేశారు. నియోజక వర్గానికి వైసీపీ,టిడిపి మిగతా 2వ పేజీలో

# ఓటు బదిలీ అవుతుందా?



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఏపీలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సమరంలో మూడు పార్టీలు.. టీడీపీ–బీజేపీ–జనసేనలు కూటమి గా ముందుకు వచ్చాయి. ఏపీలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల సమరంలో మూడు పార్టీలు.. టీడీపీ–బీజేపీ–జనసేనలు కూటమి గా ముందుకు వచ్చాయి. వైసీపీ ఓటమి, జగన్‌ను అధికారంలో నుంచి దించేయడమే లక్ష్యంగా ఈ కూట మి మొగ్గ తొడిగింది. సరే... దీనికి సంబంధించి ఎవరు ఎన్ని ఇబ్బందులు పడ్డారు? ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేశారు..? అనేది పక్కన పెడితే.. మొత్తానికి కూటమి పార్టీలు తాంబూలాలు పుచ్చేసుకుని.. ఎన్నికల తతంగంలోకి అడుగు పెట్టాయి. వీరికి కావాల్సింది.. ఉమ్మడి

**కూటమిలో అదే చర్చ**

పోరాటం కన్నా.. ఉమ్మడిగా ఓటు బదిలీ కావడం. ఇదే విషయాన్ని జనసేన అధినేత పవన్ కల్యాణ్.. పదే పదే చెబుతున్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు బ్యాం కు చీలకుండా.. చూడడమే ఇప్పుడు ముఖ్యం. ఇదేసమయంలో కూటమి పార్టీల్లో ఓట్లు బదిలీ కూడా కావాలి. ఈ రెండు కీలక అంశాలే.. ఇప్పుడు కూటమికి ప్రధాన పరీక్ష పెడుతు న్నాయి. నిజానికి చెప్పాలంటే.. అనుకున్నంత సానుకూలంగా అయితే.. క్షేత్రస్థాయిలో పరిస్థితి కనిపించడం లేదు. ఈ విషయం ఆయా పార్టీలకు కూడా తెలుసు. ఇప్పటికీ.. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల కార్యకర్తలు, నాయకులు ఎడ మొహం పెడమొహంగానే మిగతా 2వ పేజీలో



# ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

- సంయమనంతో ముందుకెళదాం
- దొంగ ఓట్లను అడ్డుకుందాం
- బూత్ కన్వీనర్లు, ఏజెంట్ల చేతుల్లోనే పార్టీ భవితవ్యం
- టీడీపీ ఆగడాలు మా దృష్టికి తెండి
- మరోసారి జగనన్నే సీఎం
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగాలని బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని సూచించారు. స్థానిక గుంటూరు ఏ 1 కన్వెన్షన్‌లో శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ సంయమనంతో ముందుకెళ్లాల్సిన సమయం వచ్చేసిందని చెప్పారు. ఈ రెండు రోజులు మనం చేసే కృషే గెలుపోటములను నిర్ణయిస్తుందని తెలిపారు. టీడీపీ కుట్రలు, కుతంత్రాలకు తెరతీసేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. దొంగ ఓట్లతో చెలరేగే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ పన్నాగలను మనమే తిప్పికొట్టాలని పేర్కొన్నారు. మన రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన ఎన్నిలు ఇవి అని చెప్పారు. ప్రజలకు న్యాయం మిగతా 2వ పేజీలో

# నాలుగు నెలలుగా కష్టపడ్డాను

## పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఎన్నికల కోసం గడిచిన 4 నెలలుగా విపరీతంగా కష్టపడుతూ అన్నీ గ్రామాలు, పట్టణాలలో,గ్రామాల్లో,వార్డుల్లో,300 కి పైగా బహిరంగ సభల్ని ఏర్పాటు చేసి ప్రజలకి దగ్గరయ్యామని గుంటూరు పార్లమెంట్ వైకాపా అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గడిచిన ఐదేళ్ళుగా పడిన కష్టాలను చూసి మార్పు కోసం ప్రజలు చూస్తున్నారన్నారు, వైసీపీ ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్య మూడు రాజధానులకి సపోర్ట్ చేస్తుంటేటీడీపీ పార్టీ ఒక రాజధాని స్టాండ్ తో ఉంది. అవినీతి డబ్బులు పంచిపెట్టి ఓట్లు సంపాదించలేరని చెప్పారు. నాకోసం సపోర్ట్ చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకి అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు. రానున్న ఎన్నికల్లో 130 నుండి 140 సీట్లు వస్తాయి.పెమ్మసానికి 2 నుండి 3 లక్షల మెజార్టీ వస్తుందని ప్రతి ఒక్కరు ధీమావ్యక్తం చేశారు.

**ఒక్కరోజు ఓటు వేస్తే...ఐదేళ్ళు మీ కోసం పనిచేస్తాం.**

చర్యకి ప్రతి చర్య తప్పదు,కష్టపడి పైకి ఎదిగిన విధానాన్ని చూసి అందరూ ఆకర్షితులవుతున్నారు. ప్రధాన సమస్యలు అంటే నీళ్ళు, నిరుద్యోగం, రహదారులు, మౌలిక వసతులు కల్పించాలని, గంజాయి

**ని నిర్మూలించాలనేదే నా ప్రధాన లక్ష్యం...**

2019 కి ముందు 250 కోట్లు గుంటూరు ఛానల్ అభివృద్ధి కోసం టీడీపీ ప్రభుత్వం జీవో విడుదల చేశారు. కానీ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత.ఆ జీవో నిధుల్ని దారి మళ్ళించిన ఘనులు వైసీపీ అధినేతదని విమర్శించారు.

**సర్వే రాళ్ళ పేరుతో ప్రజా ధనం వేల కోట్లు ఖర్చుచేశారు జగన్.**

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అనేది చాలా ప్రమాదకరమైనది.

ఆస్తి కాగితాలు ప్రభుత్వం వద్ద ఉంటే అధికారులు దోచుకునే అవకాశం ఉంది. ఏ ఎంపీ తిరగని విధంగాఉదయం నుండి సాయంత్రం వరకు ప్రచారం కోసం తిరిగానని చెప్పారు.

# ప్రలోభాలతో ఎర..!!

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలు రూ.70 కోట్లు తగ్గకుండా పంపిణీకి ఏర్పాటు చేసినట్టు ఆనోట ఈనోటా ప్రచారం సాగుతోంది. ఈ నేపథ్యంలోనే ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు సన్నహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని చోట్ల రూ.3000 నుంచి రూ.5000 చొప్పున రెండు ప్రధాన పార్టీలు అందచేశారు.ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రెండు ప్రధాన పార్టీలు ఓటుకు రూ.3 వేలు చొప్పున పంపిణీని ప్రారంభించారు.ఎలాంటి భయం లేకుండా యథేచ్ఛగా నగదు పంపిణీ జరుగుతున్నా ఎన్నికల అధికారులు పత్తా లేకుండా పోతున్నారు.గతంలో నియోజకవర్గంలో ఈ పరిస్థితి లేదని స్థానికులు చెబుతున్నారు.ఈ డబ్బు పంపిణీలో ఇతర ప్రాంతాలకు చెందిన వారే క్రీయాశీలక పాత్ర పోషిస్తున్నారు.ఆయా తరగతుల వారీగా ఓటు విలువకు ధర నిర్ణయించి పంపిణీ చేస్తున్నారు.

# ప్రశాంత ఎన్నికలే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

జరగాలంటే, పేదలు ఆర్థికంగా మరింతగా నిలదొక్కుకోవాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు. జగనన్నను సీఎం చేసుకోవడం మనందరి కర్తవ్యం అని తెలిపారు. ఈ కర్తవ్య నిర్వహణలో కీలకం బూత్ కన్వీనర్లు, బూత్‌ల ఏజెంట్లే అని చెప్పారు. మీరు బాగా పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించే సారథులవుతారని చెప్పారు. బూత్‌లలో అలజడులు సృష్టించాలని టీడీపీ ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని, అలాంటి పరిస్థితి తలెత్తితే తమకు సమాచాం ఇవ్వాలని కోరారు. క్షణాల్లో ఆయా బూత్ ల వద్దకు వచ్చేస్తామన్నారు. ఈ ఎన్నికల తర్వాత మరోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేసేది వైఎస్ జగన్ మోహన్‌రెడ్డేనని స్పష్టం చేశారు.

### దమ్మున్న నాయకుడు: లేళ్ల అప్పిరెడ్డి

శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ తన పరిపాలన వలన మేలు జరిగింది అని అనుకుంటేనే ఓటేయండి అని అడిగిన దమ్మున్న నాయకుడు ఈ రాష్ట్ర చరిత్రలో ఒక్క జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే అని చెప్పారు. జగన్‌ను ఒంటరిగా ఎదుర్కోలేక చంద్రబాబునాయుడు కూటమి కట్టాడని దుయ్యబట్టారు. గుంటూరు పశ్చిమలో మంత్రి విడదల రజినిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. ఎమ్మెల్సీ ఏసు రత్నం మాట్లాడుతూ ల్యాండ్ టిటిలింగ్ యాక్ట్‌పై చంద్రబాబునాయుడు ప్రజల్లో అపోహలు సష్టిస్తున్నారని దుయ్యబట్టారు. ఓట్ల కోసం చంద్రబాబు అబద్దపు హామీలు ఇస్తుంటే.. ప్రజల కోసం జగనన్న అమలు చేయగల హామీలే ఇస్తున్నారని పేర్కొన్నారు.

### చిత్తశుద్ధి ఉన్న నాయకుడు జగన్

చిత్తశుద్ధి ఉన్న నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే మద్దాలి గిరి తెలిపారు. అందుకే తాను చేయగల అహామీలను మాత్రమే జగనన్న ఇచ్చారని చెప్పారు. ఈ ఎన్నికల్లో గుంటూరు పశ్చిమలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురేయబోతున్నామన్నారు. అందుకు బూత్ కన్వీనర్లు, బూత్ ఏజెంట్లే కీలకమని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీవీ రావు, చందు సాంబశివరావు మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు, అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, ఆయా డివిజన్ల ఇన్‌చార్జిలు, పార్టీ అధ్యక్షులు, మడల ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్, ఎస్పీ వెల్లడి
- అసాంఘిక శక్తులపై నిఘా పెట్టాలి
- 144 వ సెక్షన్ అమల్లో ఉంది



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో మే 13 వ తేదీన సార్వత్రిక ఎన్నికలు ఉదయం 7 గంటల నుండి ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగేలా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్భంధీగా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కలక్టరేట్ లోని మీడియా సెంటర్ లో కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి , జిల్లా ఎస్పీ తుషార్ దూడి తో కలసి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఏర్పాట్లపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసిందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మద్యం షాపులు మూయించడంతో పాటు 144 సెక్షన్ అమలు చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్ధుల ప్రచారానికి ఇచ్చిన అనుమతుల గడువు ముగిసిందని, ఎటువంటి ప్రచారాలు నిర్వహించరాదన్నారు. జిల్లాలో 17,91,543 మంది ఓటర్లు ఉన్నారని , 1,915 పోలింగ్ కేంద్రాల్లో వీరు ఓటు హక్కును వినియోగించుకోనున్నారన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి 30 మంది అభ్యర్డులు జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 132 మంది అభ్యర్డులు పోటీలో వున్నారన్నారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి 2,300 మంది పిఓ లు, 2,300 మంది ఏ పి ఓ లు, 9,800 ఓపిఓ లను శనివారం ర్యాండమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలు కేటాయింపు ఉత్తర్వులను జనరేట్ చేసి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందించడం జరిగిందన్నారు. పోలింగ్ అధికారులకు ఆదివారం సంబంధిత నియోజకవర్గంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో కేటాయించి పోలింగ్ స్టేషన్ ఉత్తర్వులను అందిస్తారన్నారు. జిల్లాలో 1,915 పోలింగ్ కేంద్రాలో 372 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు వున్నాయని , 1,498 పోలింగ్ కేంద్రాల్లో (78 శాతం ) వెబ్ కాస్టింగ్ చేయడం జరుగుతుందన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 487 మందిని మైక్రో అబ్జర్వర్లుగా నియమించడం జరిగిందని , పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు 176 మందిని సెక్టోర్ ఆఫీసర్లుగా నియమించారన్నారు. పోలింగ్ కేంద్రాల లోపల, క్యూ లైన్లకు మూడు వేల సీసీ కెమెరాలతో పాటు 187 మంది వీడియోగ్రాఫర్ల ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ విధులు కేటాయించిన సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు తాడికొండ నియోజకవర్గంకు గుంటూరు జెకెసి కాలేజీ , మంగళగిరి నియోజకవర్గంకు మంగళగిరి ఆత్మకూరు లోని నిర్మలా హై స్కూల్ , పొన్నూరు నియోజకవర్గంకు పొన్నూరు పట్టణం నిదుబ్రోలు లోని సెయింట్ ఆన్స్ హై స్కూల్ , తెనాలి నియోజకవర్గంకు తెనాలి లోని జెఎంజె గ్లోబల్ స్కూల్ , ప్రత్తిపాడు నియోజకవర్గంకు గుంటూరు టీజెపిఎస్ కాలేజీ , గుంటూరు పశ్చిమ నియోజకవర్గంకు గుంటూరు లాడ్జి సెంటర్ లోని ఏఎల్ బి.ఈడి కాలేజీ , గుంటూరు తూర్పు నియోజకవర్గంకు సాంబశివరావుపేట లోని ఏసీ కాలేజీ కి ఆదివారం ఉదయం 7 గంటలకు వెళ్ళి ఎన్నికల సామాగ్రి , ఈవియం లు తీసుకొని ఏర్పాటు చేసిన బస్సుల్లో వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పోలింగ్ మెటీరియల్ తీసుకువెళుతున్న వాహనాలకు , సెక్టోరల్ అధికారుల వాహనాలకు బందోబస్తుకు వచ్చే పోలీసు వాహనాలకు జిపిఎస్ పరికరాలను ఏర్పాటు చేయడం జరిగిందని , కలక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ నుండి , రిటర్నింగ్ అధికారుల కార్యాలయం నుండి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పోలింగ్ రోజు అభ్యర్డులు తిరగడానికి ఒక వాహనం, ఒక వాహనం వారి ఏజెంట్ కు , ఒక వాహనం కార్యకర్తలకు మొత్తం మూడు వాహనాలకు అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి వాహనంలో ఐదుగురుకి మించి ప్రయాణించడానికి వీలు లేదని , అభ్యర్ధికి అనుమతించిన వాహనాన్ని ఇతరులు వినియోగించరాదన్నారు. పోలింగ్ సమయానికి 48 గంటల ముందు నుండి అభ్యర్ధులు ఓటర్లను ప్రభావితపరిచేలా సమావేశాలు , ర్యాలీ లు , బల్క్ ఎస్ఎమ్ఎస్ లు , వాయిస్ కాల్స్ ను చేయరాదన్నారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను కలక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 0863 2234301 తెలియజేయవచ్చున్నారు. సివిజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు 98 శాతం యాక్యురెస్సీ తో పరిష్కారించడం జరిగిందన్నారు. ఎన్నికల రోజు కలక్టరేట్ లో కమ్యూనికేషన్ , మీడియా మానిటరింగ్ కంట్రోల్ రూమ్ , వెబ్ కాస్టింగ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పోలింగ్ జరుగుతున్న తీరును పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. మీడియా లో వచ్చే వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికే 20 శాతం అదనంగా అవసరమైన ఈవిఏం లను కమీషనింగ్ చేసి సిద్దం చేయడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఈవిఏం ల సమస్యలు ఉత్పన్నమైతే సత్వరమే స్పందించి 15 నిమిషాల లోపల పోలింగ్ కేంద్రానికి చేరుకొని పరిష్కరించేలా సెక్టరల్ అధికారులతో పాటు టెక్నికల్ సిబ్బందిని అన్ని మండలాల్లోనూ అందుబాటులో వుంచడం జరిగిందన్నారు. జిల్లాకు బిఈఎల్ కంపెనీ నుండి 21 మంది ఈవిఏం ఇంజినీర్లు వచ్చారని , నియోజకవర్గానికి ముగ్గురు చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో హోం ఓటింగ్ కు 2,348 మంది ఎంపిక చేసుకోగా , 2,292 మంది ఓటింగ్ లో పాల్గొన్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఈ నెల 5,6,7, 8 మరియు 9 తేదీలలో ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఎన్నికల విధుల్లోనూ, అత్యవసర సేవల విభాగాల్లోని ఉద్యోగులు 20,397 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోలింగ్ రోజు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేందుకు మే 13 వ తేదీన ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, ప్రైవేట్ సంస్థలు , వ్యాపార సంస్థలు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించడం జరిగిందన్నారు. పౌరుల ప్రాథమిక హక్కు అయిన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లేకుండా యాజమాన్యాలు సెలవు ప్రకటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని ప్రజలందరూ మే 13వ తేదీ ఎన్నికల రోజు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు గుర్తింపు కార్డు లేదా ఎన్నికల సంఘం అనుమతించిన ఇతర గుర్తింపు కార్డులు పాస్ పోర్ట్ , డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు , పాన్ కార్డు తదితర 12 రకాల గుర్తింపు కార్డులతో ఏదో ఒకటి తీసుకొని వెళ్లాలన్నారు. ఇప్పటికే ఓటరు స్లీప్ ల పంపిణీ పూర్తి అయిందని , పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని , వేసవి ఎండల దృష్ట్యా నీడ కోసం షామియానాలు , మంచినీరు అందుబాటులో వుంచడం జరుగుతుందన్నారు. వికలాంగులు , వృద్ధుల కోసం వీల్ చైర్స్ , కుర్చీలు ఏర్పాటు చేశారని , ప్రజలందరూ ఎన్నికల రోజు తప్పక ఓటు హక్కును వినియోగించుకో వాలన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ దూడి మాట్లాడుతూ జిల్లాలో సార్వత్రిక ఎన్నికలకు దాదాపు నాలుగు వేల మంది పోలీసు అధికారులు , సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని , వీరిలో 11 కంపెనీల సిఏపి ఎఫ్ , ఎస్ఏపి సిబ్బంది వున్నారన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద నాలుగు అంచెల భద్రతతో పాటు , క్విక్ రెస్పాన్స్ టీమ్స్ , స్ట్రైకింగ్ ఫోర్సెస్ , పికెట్స్ , చెక్ పోస్టులలో విధులు నిర్వహిస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికలకు 48 గంటల ముందు తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి ఇప్పటికే మద్యం షాపులన్నీ మూయించడం జరిగిందని , నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ఓటు లేని ఇతర ప్రాంతాల వ్యక్తులు ఉండకుండా ప్రత్యేక టీములతో తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు ఉచిత బహుమతులు , నగదు పంపిణీలపై పోలీసు కార్యాలయంలోని సెంటర్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిఘాపెట్టి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.

# ఓటు బదిలీ అవుతుందా?

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నారు. సరే.. మిగిలిన నియోజకవర్గాల్లో మాత్రం కొంత పనిచేస్తున్నా.. అది పూర్తిగా అధినేతల ముందు మాత్రమే కనిపిస్తున్న ఐక్యత. ఇక, ఈ లొసులు అలా ఉంచితే.. కూటమి ఓట్లు బదిలీ అయ్యేలా చంద్రబాబు, పవన్‌లు అయితే.. అలుపెరుగని కృషి చేశారు. ఒకానొక దశలో జనసేన కార్యకర్తలను, పవన్ అభిమానులను ముగ్ధులను చేసేందుకు నారాలోకేష్ ను సైతం పక్కన పెట్టారు. మేనిఫెస్టో విడుదలలో కానీ.. కూటమి సభల్లో కానీ.. నారా లోకేష్ కనిపించలేదు. దీనికి కారణం.. నెంబర్ 2 స్థానం పవన్‌దేనని ప్రొజెక్టు చేయడమే తద్వారా.. జనసేన నుంచి టీడీపీకి ఓట్ల బదలాయింపు చేయాలనేది ప్రధాన లక్ష్యం. ఇక, బీజేపీ నుంచి ఓట్లు బదలాయింపు ఉంటుందా? అంటే.. ఇప్పటి వరకు అలాంటి చర్చలేదు. మరోవైపు.. బదలా యింపు ప్రక్రియ ఎలా ఉన్నా.. మోడీ రాకతో కూటమిలో జోష్ పెరిగిందని పార్టీలు చెబుతున్నాయి. పవన్, చంద్ర బాబు సుడిగాలి పర్యటనలు చేస్తూ.. నాయకులు, కార్యకర్తలు ఎలా ఉన్నా.. తమ పనితాము చేసుకుపోయారు. తద్వారా.. అయినా.. ఓటు బదిలీ జరుగుతుందని ఆశలు పెట్టుకు న్నారు. కానీ, పరిస్థితి మిశ్రమంగానే ఉంది. సీటు దక్కని వారు ఇంకా అసంతృప్తిలోనే ఉన్నారు. ఉదాహరణకు తిరుపతి, నూజివీడు, పి.గన్నవరం, ఎచ్చర్ల, శ్రీకాకుళం, చీపురుపల్లి వంటి అనేక నియోజకవర్గాల్లో సుమారు 50 వరకు స్థానాల్లో నాయకుల మధ్య కలివిడి కనిపించడం లేదు. ఇది కూటమిలో చర్చకు దారితీస్తోంది. అయితే.. చివరి నిముషంలో అధినేతలు ఇచ్చే పిలుపు. తర్వాత జరిగే సమీకరణలు వంటివి ఏమైనా మార్పు చేసే అవకాశం ఉందని అంచనా వేసుకుంటున్నారు. వాస్తవం అయితే.. ఇదే! దీనికి మించి అంతా బాగుందని అనుకుంటే.. వారికి వారు ఇబ్బందులు కొనితెచ్చు కున్నట్టే అవుతుంది.



# పిఠాపురంలో పవన్ ను కలసిన "బొర్రా"

- బొర్రా భవిష్యత్తుకు జనసేనాని భరోసా
- "కన్నా" ను గెలిపించాలని సూచన
- పవన్ కు మద్దతుగా పిఠాపురంలో ప్రచారం నిర్వహించిన అప్పారావు.



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్

" మీ రాజీనామా బాధించింది,మీ లాంటి నిస్వార్థ మెగా అభిమానులు పార్టీకి ఎంతో అవసరం,మీ రాజీనామా తిరస్కరిస్తున్నా,మీ రాజకీయ భవిష్యత్తుకు నాది హామీ,నమ్మి వెంట నడవండి" అంటూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తనకు పిఠాపురంలో కలసిన నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త బొర్రా వెంకట అప్పారావుతో చెప్పిన మాటలివి.తనను చూసిన వెంటనే బొర్రాను ఎంతో ఆప్యాయంగా పలకరించి, ఆలింగనం చేసుకుని ముచ్చటించారు. పిఠాపురంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలవాలని దత్తాత్రేయ స్వామిని కోరుకున్నానని,పవన్ గెలుపు కోసం 5 రోజులు శ్రీ రాజశ్యామలా దేవి యాగం చేశానని పవన్ కళ్యాణ్ కు బొర్రా తెలియజేశారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ఎన్డీఏ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ కన్నా లక్ష్మీనారాయణ గెలుపుకు మద్దతివ్వాలని పవన్ కోరగా..గ్రామ గ్రామాన ప్రచార కార్యక్రమంలో కన్నాతో కలిసి పని చేస్తున్నానని, మంచి మెజారిటీతో కన్నా గెలవబోతున్నారని బొర్రా పవన్ కళ్యాణ్ కు వివరించారు.మొత్తానికి తాను మెగా కుటుంబానికి విధేయుడినని మరోసారి చెప్పకనే చెప్పారని జనసైనికులు బొర్రాను అభినందిస్తున్నారు.ఓటుకు నోటు పంపిణీ విధానం లో సీటుకు చేటుతన మన అనే క్రమంలో ఓటర్లకు నగదు పంపిణీఈ క్రమంలో నగదు అందని ఓటర్లు దుమ్మెత్తి పోస్తున్న వైనం మాచర్ల మేజర్ న్యూస్ః ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి నామినేషన్, ప్రచారం,అలిగిన కార్యకర్తల బుజ్జగింపులు,వలసలు ఇలా ఇవన్నీ ఒక ఎత్తయితే ఎన్నికల తేదీకి ముందు మూడు రోజులు చాలా కీలకమైనవి. ఎందుకంటే ఈ మూడు రోజుల వ్యవధిలో అంతా తారుమారయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఎవరు ఎంత ఊహించినా ఎన్ని అనుకున్నా ఆ మూడు రోజుల్లో డబ్బు పంపిణీ ప్రక్రియ కీలకం.ఈ ప్రక్రియలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా రాజకీయ పార్టీలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.ఇదిలా ఉంటే మాచర్ల నియోజక వర్గంలో రెండు ప్రధాన పార్టీలలో ఒకరు ఓటుకు రూ.3000 మరొకరు 2000 పంపిణీ చేస్తున్నారు.ఉన్న ఓటర్లలో 80 శాతం మంది ఓటర్లకు మాత్రమే నగదును పంపిణీ చేస్తున్నారు. ఈ క్రమంలో మన పార్టీ కానివారు అనుకున్నవారికి నగదు ఇవ్వడంలేదు.మనవారు అనుకుంటేనే ఓటుకు నోటు ఇస్తుండడంతో ఇలా అయితే ఎలా? అంటూ ఓటర్లు దుమ్మెత్తి పోస్తున్నారు. మన వాళ్ళు ఎలాగూ మనకే వేస్తారు.మనవారు కాని వారికి నోటు ఇస్తేనే కదా వారు మనవారు అవుతారని, ఉదాహరణకు మన ఓటర్లు కాని ఒక కుటుంబంలో ఆరు ఓట్లు ఉంటే వారు మన ఓటర్లు కాకపోయినా మనం ఇచ్చిన నోటుకి వారిలో మూడు ఓట్లు మనవైపు వచ్చినా లాభమే కదా..లేదు రెండు ఓట్లు వచ్చినా నష్టం లేదు కదా అనే విధానంలో ఓటర్లు చర్చించుకుంటున్నారు.అందుకనే మన అయినా కాకపోయినా అందరికీ ఇస్తే వారిలో కొద్ది మందైనా తీసుకున్న నోటుకు న్యాయం చేస్తారని ఇది తన మన అని చూడకుండా ఓటుకు నోటు ఇచ్చే పార్టీకి లాభం చేకూరే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఒక పార్టీ ఎక్కువ ఒక పార్టీ తక్కువ ఇవ్వడం వలన కొంతలో కొంతైనా ఎక్కువ ఇచ్చే వారి వైపు మొగ్గు చూపే అవకాశం లేకపోలేదు.ఈవిధానంవలన తక్కువ ఇచ్చినా గెలుస్తామని ఊహించిన పార్టీకి గండిపడక తప్పదు.ఆ తర్వాత తెలుస్తుంది చేసిన తప్పిదం.కనుక గెలుపోటముల పోరులో ఎదుటివారికి ఎక్కడా అవకాశం ఇవ్వకూడదు. కొన్ని తప్పిదాలు తర్వాత అర్థమవుతాయి. అప్పుడు ఎన్ని అనుకున్నా ఉపయోగం ఉండదు.అందుకే ఓటర్లను డబ్బుతో ప్రలోభ పెట్టడం చట్టవిరుద్ధం. అయినా బహిరంగ రహస్యంగానే పార్టీలు పంపిణీ చేస్తుంటాయి.ఈ క్రమంలో ఏ పార్టీ అయినా అందరినీ సమానంగా చూడవలసిన అవసరం ఉంది.

## ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు నియోజకవర్గంలో పలు గ్రామాలలో పెదకూరపాడు నియోజకవర్గ కూటమి ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సతీమణి భాష్యం లావణ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఆమెకు స్థానిక ప్రజలు ఘనస్వాగతం పలికి పూల వర్షం కురిపిస్తూ బాణాసంచి కాల్చి అపూర్వ స్వాగతం తో నిరాజనాలు పలికారు. మహిళలు హారతులు పట్టారు ప్రజా సంక్షేమమే టిడిపి దయమని పేద ప్రజలకు ఉపాధి అవకాశాలు లభించాలంటే టిడిపికే సాధ్యమని పేర్కొన్నారు రాష్ట్రంలో జగన్ సృష్టించిన విధ్వంసాలు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరా అని గుర్తు చేశారు ప్రజల భవిష్యత్తు కోసం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆమె తెలిపారు. నియోజకవర్గంలో వైసిపి ఎమ్మెల్యే శంకర్రావు అధికారంలో ఉన్నప్పుడు ప్రజల అభివృద్ధి అసలు పట్టించుకోలేదన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కనీసం గ్రామాలలో ఉన్న ప్రజల వైపు కన్నీటి చూడలేదని ఎమ్మెల్యేకి నియోజకవర్గ నాయకులు మండల నాయకులు మాత్రమే ఉన్నారని గుర్తు చేశారు. ఇలాంటి ఎమ్మెల్యే మళ్లీ గెలిస్తే ప్రజలకు టోపీ పెట్టడం ఖాయమన్నారు పెదకూరపాడు ని వైసీపీ ఎమ్మెల్యే శంకర్రావు నుంచి కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కుటుంబంలో ఎంతమంది చదువుకున్న పిల్లలు ఉంటే అన్ని 15 వేల రూపాయలు వడ్డీ లేని రుణం కింద పది లక్షలు ఇస్తారని ఇలా చెప్పుకుంటూ పోతే కుటుంబాల అభివృద్ధి చెందటానికి ఎన్నో ఉన్నాయని మీరందరూ మరొకసారి ఆలోచించుకొని కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ కి పార్లమెంటు అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలకు ఈనెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.

# అడుగడుగునా హారతులు, సన్మానాలు






- విజయ యాత్రను తలపించిన ప్రచార ర్యాలీ
- మరోసారి ఆశీర్వదించండి.. ఐదేళ్లు మీకు అండగా ఉంటా: ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని పెదకూరపాడు శాసనసభ్యులు, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరు శంకరరావు అన్నారు. ర్యాలీలో ప్రజలనుద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. గత ఐదేళ్లుగా కుటుంబాన్ని వదిలే ప్రజలే కుటుంబంగా భావించి సేవ చేశానన్నారు. గతంలో మూడు దశాబ్దాల్లో జరగని అభివృద్ధిని.. సీఎం జగన్ ప్రోత్సాహంతో ఐదేళ్లలో చేసి చూపించానన్నారు. అమరావతి - బెల్లంకొండ రోడ్డు పూర్తి కాబోతుందన్నారు. క్రోసూరుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ తెప్పించానన్నారు. నియోజకవర్గంలో 27 కోట్లతో ఆస్పత్రులు నిర్మించామన్నారు. ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లు నిర్మించామన్నారు. అచ్చంపేటలో గురుకుల పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు తెచ్చి ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చామన్నారు. కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి టెండర్ దశ దాటించామన్నారు. ఆ బ్రిడ్జి పూర్తైతే అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండలాలు ఆర్థికంగా బలపడతాయన్నారు. అమరావతి - తుళ్లూరు డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. తాను చేసిన అభివృద్ధిలో కనీసం నాలుగో వంతు అయినా టీడీపీ హయాంలో జరిగిందా అని ప్రశ్నించారు. సీఎం జగన్ నవరత్నాలతో ప్రతి ఇంటికి సంక్షేమం అందించామన్నారు. అమ్మఒడి, చేయూత, రైతు భరోసా, ఆసరా వంటి పథకాలతో ప్రతి ఒక్కరినీ ఆదుకున్నామన్నారు. మన సంక్షేమ పథకాలను విమర్శించిన చంద్రబాబు.. ఇప్పుడు అవే ఇస్తామంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సంక్షేమ పథకాలతో రాష్ట్రం శ్రీలంక అవుతుందన్న బాబుకు.. మరి అవే పథకాలు ఆయన ఇస్తే సింగపూర్ అవుతుందా అని ప్రశ్నించారు. పెదకూరపాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సాగునీరు ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు ఇవ్వడే తన లక్ష్యమన్నారు. పులిచింతల బ్యాక్ వాటర్ నుంచి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నాగిరెడ్డి పాలెం చెరువుకు నీళ్లు తెచ్చి.. కెనాల్స్ ద్వారా అచ్చంపేట, బెల్లంకొండ, క్రోసూరు మండలాలకు తాగునీరు, సాగునీరు అందించే బాధ్యత తనది అని చెప్పారు.





# భాష్యం విజయం లాంచనమే... దృష్టి అంత మెజార్టీ కోసమే

పెదకూరపాడు, మేజర్‌న్యూస్

పెదకూరపాడు నియోజకవర్గంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన భాష్యం ప్రవీణ్ విజయానికి అత్యంత సమీపంలో ఉన్నారని శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి భాష్యం గెలుపు లాంచనమేనని అయితే అత్యధిక మెజార్టీ కోసమే దృష్టి అంతానంటూ టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు బహిరంగంగానే చెబుతున్న మాట.. మండుటెండల్లో సైతం భాష్యం ప్రవీణ్ కు బ్రహ్మరథం పడుతున్నారు. అడుగడుగునా నిరాజనాలు పలుకుతున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెదకూరపాడు నియోజకవర్గంలోని పెద్దకూరపాడు అచ్చంపేట క్రోసూరు మండలాలలోని పలు గ్రామాలలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీ ఉమ్మడి అభ్యర్థి బరిలో నిలిచిన భాష్యం ప్రవీణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరి వెంట నాయకులు జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్ కూడా ఉన్నారు వీరంతా రోడ్ షోలు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి చెందడానికి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. మండుటెండల్లో సైతం ఇంటింటా ప్రచారం ర్యాలీలు నిర్వహిస్తున్న భాష్యం ప్రవీణ్ కు ఎంపీ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలకు నియోజకవర్గ ప్రజలు పడుతున్న నిరాజనాలే విజయానికి అర్థం పడుతున్నాయని తెలుగుదేశం తమ్ముళ్లు జనసేన బీజేపీ నాయకులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.





కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అచ్చంపేట మండలం వేల్పూరు పెదకూరపాడు మండలం లగడపాడు గ్రామాల్లో ప్రచారాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకుంటూ అందర్నీ పలకరించారు.

**టిడిపిలోకి భారీ చేరికలు....**

**వైఎస్ఆర్సిపి కి కోలుకోలేని దెబ్బ....**

పెదకూరపాడు నియోజకవర్గంలో టిడిపికి రోజురోజుకు ఆదరణ పెరుగుతుంది .ఈ మేరకు వైకాపా నుండి భారీగా టిడిపి పార్టీలోకి చేరికలు ఎక్కువయ్యాయి దీనిలో భాగంగానే శుక్రవారం కూడా పెద్దకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు మండలంలోని పెదకూరపాడు ,అమరావతి మండలంలోని అమరావతి గ్రామపంచాయతీ పరిధిలో క్రోసూరు మండలంలో వైకాపాకు చెందిన పలువురు యువత కొందరు నాయకులకు కూడా తమ అనుచరులతో టిడిపిలోకి చేరారు. టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి మేనిఫెస్టో లోని అంశాలు మెచ్చి టిడిపి పార్టీలోకి చేరి కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అమరావతి మండలంలో 100 కుటుంబాలు వైసిపి పార్టీకి వీడ్కోలు పలికి టిడిపి పార్టీలో చేరారు అలాగే పెదకూరపాడు గ్రామానికి చెందిన 15 కుటుంబాలు అనుచరులతో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ వారందరికీ టిడిపి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎన్ వి వి ఎస్ వరప్రసాద్, కంచెటి సాయి మేకల హనుమంతరావు, చేస్తున్న కార్యక్రమాలు ప్రజాక్షేమమే లక్ష్యంగా పాటుపడుతున్న విధానం నచ్చి చేరుతున్నట్లు ప్రకటించారు.

**నియోజకవర్గంలో సమస్యలు తీరాలంటే ఉమ్మడి అభ్యర్థినీ గెలిపించాలి :జి డి సి సి బ్యాంకు మాజీ డైరెక్టర్ వరప్రసాద్**

పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని పెదకూరపాడు అమరావతి క్రోసూరు అచ్చంపేట మండలాలలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. కూరపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి నియోజకవర్గ సమస్యలు తీరాలంటే అందులో ఒకసారి ఆలోచించుకొని ఉమ్మడి టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో సాగు, త్రాగు నీరు, డ్రైనేజీ సమస్య, రోడ్లు ఇటువంటివి ఎన్నో సమస్యలతో ప్రజలను వెంటాడుతున్నాయని ఆ సమస్యలన్నీ తీరాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో భాష్యం ప్రవీ ణ్ పార్లమెంటు పరిధిలో శ్రీకృష్ణదేవరాయలు ను గెలిపించవలసిన బాధ్యత మనందరిపై ఉందని వరప్రసాద్ తెలిపారు. టిడిపి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ అలుపెరగని పోరాటం చేసి సైనికుల పనిచేయాలని అప్పుడే మనకి విజయం వరిస్తుందని ఆయన కోరారు. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారమవుతాయన్నారు. వైయస్ జగన్ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని ఎస్సీలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన తీరుపై తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలు లు ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్ గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భాష్యం ప్రవీణ్ కు మద్దతు పలికిన జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

లగడపాడు గ్రామం లో శుక్రవారం నాడు జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు చిల్లపల్లి సత్యం ఆధ్వర్యం లో సభ్యుల సమావేశం జరిగింది.ఈ సమావేశం లో ఉమ్మడి కూటమి పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ని కలసి ఆయనకు మద్దతు ఇవ్వాలని ఆ సంఘం కార్యాలయం లో కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి తీర్మానం చేశారు . ఈ కార్యక్రమం లో ఆ సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు చిల్లపల్లి సత్యం సంఘం పల్నాడు జిల్లా గౌరవ సలహాదారు అనుముల వెంకట్రావు. లగడపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు వేంకటేశ్వర్లు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పుట్టా వెంకట్రామయ్య, మహిళా కమిటీ అధ్యక్షురాలు సామ్రాజ్యం,రామారావు, శ్రీనివాసరావు చేనేత కార్మికులు పాల్గొని మద్దతుగా తీర్మానం జరిపారు.

# ప్రచారాన్ని హోరెత్తిస్తున్న భాష్యం కుటుంబ సభ్యులు





పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది ఉమ్మడి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అధినాయకులతో అవసరం లేకుండా తన నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారాన్ని పోరెత్తించారు. నియోజకవర్గంలో 120 గ్రామాలు ఉన్నాయి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో తనదైన శైలిలో ఆయనతో పాటు ఆయన సతీమణి భాష్యం లావణ్య, ఆయన కుమారుడు భాష్యం అఖిల్, స్టార్ క్యాంపెయిన్లు గా రంగంలోకి దింపి ప్రణాళికలు సిద్ధం చేసుకుని నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి సూపర్ సిక్స్ పథకాల ను వివరిస్తూ కరపత్రాలను పంచుతూ ఓటర్లు ఆకర్షిస్తూ ఆక్కున చేర్చుకున్నారు. అదే స్థాయిలో ఓటరు కూడా తెదేపా మద్దతు తెలుపుతూ మా ఓటు భాష్యం ప్రవీణ్ కే అని చెప్పడమే కాకుండా బ్రహ్మరథం పడుతున్నారు .ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ప్రచారంలో స్పీడ్ పెంచి రోజులో కనీసం నాలుగైదు గ్రామాల్లో ప్రచారం చేస్తూ నాయకులను కలుస్తూ ఎన్నికల వ్యూహాన్ని రచిస్తూ చాప కింద నీరు లాగా భారీ మెజారిటీ కోసం ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. తెలుగుదేశం పార్టీలో ఎక్కడ పొరపచ్చాలు లేకుండా నాయకుల మధ్యన ఏదైనా పొరపచ్చం ఏర్పడితే వెంటనే సమస్యలు



పరిష్కరించి ఇరువురు నాయకులను సమన్వయం చేస్తూ ఒక తాటిపై తెస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేసే గతంలో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజారిటీ రావడానికి కృషి చేయాలని దశాదిశా చేస్తున్నారు.





# పిల్లల భవిష్యత్ బాగుండాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలి



బొల్లాపల్లి మేజర్‌న్యూస్

రాష్ట్రంలో పిల్లల భవిష్యత్ కోరుకునే వారందరి ఓటు ఈ ఎన్నికల్లో కూటమికే వేయాలని కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు. మండలంలోని పేర్ల పాడు గ్రామంలో వారు ఎన్నికలప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు ఆకాంక్షలతో ఉద్యోగాలు వస్తాయని పిల్లల్ని చదివిస్తుంటే గడిచిన మూడేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వని జగన్ ప్రభుత్వాన్ని ఏమనాలిఅని,మళ్లీ వాళ్లకు ఓటెందుకు వేయాలని ప్రశ్నించారు. పీర్లపాడు గ్రామంలో నిర్వహించిన ఈ ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు.నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా మహిళలు ఎక్కువగా పాల్గొనడం పట్ల చాలా ఆనందంగా ఉందని తెలిపారు.చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో 4పథకాలు మహిళలకు సంబంధించినవే ఉన్నాయని, అందుకే ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని, తెలుగుదేశం పార్టీ రావాలని కసిగా పనిచేస్తున్నారన్నారు.పిల్లల భవిష్యత్తు కోసం అందరూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని తెలిపారు.గత ఎన్నికల్లో అలివిగాని హామీలిచ్చిన బొల్లా ఈ అయిదేళ్లలో అవినీతి చేయడం తప్ప వాటిని నెర వేర్చే పనికి మాత్రం పూనుకోలేదన్నారు. తంగిరాల డ్యామ్ నిర్మాణం,ఇంజినీరింగ్ కళాశాల తీసుకొస్తానని హామీ ఇచ్చి తీసుకురాలేదన్నారు.హామీల అమల్లో ఎమ్మెల్యే బొల్లా వైఫల్యాలే ఇప్పుడు జీవీ ఆంజనేయులు గెలుపుబాటలుగా మారాయన్నారు.ఈసారి అవకాశం ఇస్తే వినుకొండ తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు.వరికపూడిశెల పూర్తి చేస్తామని యువగళం పాదయాత్రలో శిలాఫలకం వేసి మరీ లోకేశ్ కూడా హామీ ఇచ్చారని గుర్తు చేశారు.తాగు,సాగునీటి కష్టాలను తీర్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తారని తెలిపారు.అనంతరం గడపగడపకు తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలన పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ రోజున తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆర్వో శ్యాం ప్రసాద్ సమీక్ష




మాచర్ల ప్రతినిధి, మేజర్‌న్యూస్: మాచర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు జాయి ంట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ మాచర్ల నియోజకవర్గం కి చెందిన సెక్టార్ ఆఫీసర్స్ తో పోలింగ్ రోజు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆదివా రం జరిగే ఎన్నికల సామాగ్రి పంపిణీ వద్ద వారికి కేటాయించిన పోలిం గ్ అధికారులతో సమన్వయం చేసుకోవడం , పోలింగ్ రోజు న పోలి ంగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు గురించి సమగ్రంగా చర్చించడం జరిగి ంది. అదేవిధంగా శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచార సమ యం ముగిసినందున 144 అమలులో ఉందని ర్యాలీలకు ప్రచా రాల కు ఇక అనుమతి లేదని ఆర్వో శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు.299 పోలిం గ్ కేం ద్రాల వద్ద వెబ్ కాస్టింగ్, 64 పోలింగ్ కేంద్రాల వద్ద వీడి యో గ్రాఫర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుం దన్నారు.

## శావల్యాపురం నుంచి పార్టీలోకి చేరికలు



శావల్యాపురం, మేజర్‌న్యూస్: మండలంలోని శానంపూడి గ్రామం నుండి వైసిపి వైస్ ప్రెసిడెంట్ అమృత పూడి చిన్న తిరుపతయ్య వైసీపీ ని వీడి టీడీపీ లోకి చేరారు.వీరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి, జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు వచ్చిన వాళ్లందరికీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటి ఎన్నికల ప్రచారం



వినుకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని గంగిరెడ్డుల ఉప్పరపాలెం గ్రామంలో కుటుంబ అభ్యర్థి జీవి ఆంజనేయులు సతీమణి లీలావతి, నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు సతీమణి డాక్టర్ మేఘన,మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జునరావు ఎన్నికల ప్రచా రం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి తెలుగు దేశం పార్టీ పథకాల గురించి వివరిస్తు వారి సమస్యలు తెలుసుకు న్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్ర మంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,మహిళలు పాల్గొన్నారు.

# రెచ్చగొడుతున్నారు.. ప్రత్యేక బలగాలు పంపండి

వినుకొండ, మేజర్‌న్యూస్

నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగకుండా చేసేందుకు, రెచ్చగొట్టి గొడవలు సృష్టించేందుకు ప్రతిపక్ష టీడీపీకి చెందిన జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావులు ప్రయత్నిస్తున్నారని, ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు గారు ఆరోపించారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే, ప్రజలు ప్రశాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలంటే ప్రత్యేక బృందాలతో బందోబస్తు ఏర్పాటు చేయాలని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలు తమ ఓటు తామే వేయాలని, రిగ్గింగ్ చేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.

**పోటీ చేస్తుంది జీవీనా మక్కెనా?**

నియోజకవర్గంలో తనకు ప్రత్యర్థి ఎవరో అర్థం కావటం లేదని, టీడీపీ తరపున జీవీ పోటీలో ఉన్నారో, మక్కెన పోటీ చేస్తున్నారో అర్థం కావటం లేదన్నారు. రౌడీయిజం చేసే పరిస్థితి ఈ నాయకుల వల్ల వచ్చిందన్నారు. మక్కెన దుష్ప్రచారం చేస్తుంటే, ప్రజలను రెచ్చగొడుతుంటే, రౌండీ యిజం చేస్తుంటే జీవీ నవ్వుతూ ఉంటారని ఎద్దేవా చేశారు. సింగర చెరువులో ఉన్న నీటిని వాలితిప్పి వెళ్ళగొట్టి నీటి ఎద్దడి సృష్టించాలని, తద్వారా రాజకీయ లబ్ధి పొం దాలని చూసిన జీవీ, మక్కెనల చర్యలను ప్రజలు గుర్తించాలన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి గారి చొరవతో నీటి విడుదల చేసి, చెరువును నింపా మన్నారు. రెచ్చగొట్టేలా మాట్లాడటం నాపై దుష్ప్ర చారం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మక్కెన... కోపముంటే కత్తితో పొడువు...!**



తనపై దుష్ప్రచారం చేస్తున్న మక్కెన మల్లికార్జునరావుకుకు తనపై కోపం ఉంటే ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని, కోపం ఉంటే కొట్టమని, ఇంకా కోపం ఉంటే కత్తితో పొడవమని బ్రహ్మనాయుడు గారు వ్యాఖ్యానించారు. ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకునే హేయమైన చర్యలను మానుకోవాలని మక్కెనకు విజ్ఞప్తి చేశారు. సింగర చెరువును విస్తరించి ప్రజలకు నీరందిస్తుంటే, మక్కెన మాత్రం తన చేపల చెరువులు పోయినందుకు తనపై కక్షకట్టాడని అన్నారు. తన సొంత ఊరికి వెళ్లి అపనిందలు, అబద్ధాలు చెప్పటమే పనిగా పెట్టుకున్నారని అన్నారు. లింగన్న కుంటను లాగేసుకున్నందుకు, పెదకంచర్ల చెరువును ప్రభుత్వానికి ఇస్తున్నందుకు, మక్కెన కు చెందిన 29 చేపల చెరువులను తనకు లేకుండా చేసినందుకు తనపై మక్కెన శత్రుత్వం పెంచుకున్నారని తెలిపారు. ఈ విషయాలను ప్రజలు గుర్తించాలని కోరారు. తన గెస్ట్ హౌస్ ఖాళీ చేయించి అక్కడ ప్రభుత్వ స్కూలు కడుతున్నందుకే తనపై మక్కెనకు కోపమంటూ మండి పడ్డారు. మక్కెన, జీవీ ఆంజనేయులు ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు ఆశీస్సులు తనపై ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మంచి చేసిన నాయకుడిగా గుర్తిస్తే, రానున్న జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ఫలాలు అందాలంటే, వాలంటరీ వ్యవస్థ కొనసాగాలంటే, సచివాలయ వ్యవస్థ ద్వారా సేవలందాలంటే ఫ్యానుగుర్తుపై తనకు ఓటేసి దీవించాలని, ఎంపీ అభ్యర్థిగా అనిల్ కుమార్ యాదవ్ గారికి ఓటేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లో బ్రహ్మరథం పట్టిన ప్రజలకు, వెంట నడిచిన నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ఈ సందర్భంగా శాసనసభ్యుల వారు కృతజ్ఞతలు తెలిపారు..

# పేట ప్రజల ఓటరులారా ఆలోచించండి

నరసరావుపేట, మేజర్‌న్యూస్

రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ అంతర్జాతీయ స్థాయిలో ఉందన్న విషయాన్ని ప్రజలు దృష్టిలో పెట్టుకొని ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాల్సిన బాధ్యత పేట ప్రజలపై ఉందన్నారు. ఉద్యోగాలు, ఉపాధి లేక యువత జీవితాలు చిన్న భిన్నమయ్యా యని ఆలోచించుకోవాల్సిన బాధ్యత మీపై ఎంతైనా ఉందని వివరించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామ చంద్ర ప్రసాద్ అన్నారు. గత ఎన్నికల సమయంలో తీసుకున్న ఒక చిన్న పొరపాటు నిర్ణయం కారణంగా ఐదేళ్లుగా అవస్థలు పడుతున్నాం.ఇప్పటి వరకు అనుభవించిన అవమా నాలు, అకృత్యాలు చాలు.13వ తేదీన జరిగే ఎన్నికల్లో మన భవిష్యత్తు కోసం ఆలోచించి ప్రజలంతా విజ్ఞతతో ఓటు వేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ అభ్యర్థించారు.రాష్ట్రానికి రాజధాని లేదు,పోలవరం పూర్తి కాలేదు.యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి.చంద్రబాబు రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయి రాజధాని నిర్మించాలని తలచారు.పట్టిసీమతో గోదావరి జలాలు కృష్ణాకు తరలించి కృష్ణా డెల్టాను సస్యశ్యామలం చేశారు.రాష్ట్రంలోని నదులన్నింటినీ అనుసంధానించి ప్రతి ఎకరాకు నీరివ్వాలని భావిస్తే జగన్ రెడ్డి వచ్చాక మొత్తం నాశనం చేశాడు.ఉద్యోగాలు,ఉపాధి అవకాశాల కోసం ఇప్పటికీ మన రాష్ట్ర యువత పొరుగు రాష్ట్రాలకు వలసలు వెల్లాల్సిన దుస్థితి కల్పించారు.పైగా గంజాయి, డ్రగ్స్,కల్తీ మద్యంతో యువత జీవితాలను చిత్తు చేస్తున్నాడు.మరోసారి జగన్ రెడ్డిని గెలిపిస్తే.. ప్రతి ఇంటిలో గంజాయి, డ్రగ్స్ విస్తరిస్తారు. మన పిల్లల జీవితాలను బుగ్గిపాలు చేస్తారు.నరసరావుపేటలో కూడా లిక్విడ్ గంజాయి తీసుకొచ్చారంటే అధికార పార్టీ నాయకుల బరితెగింపు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలి.గతంలో చేసిన పొరపాటు మరోసారి చేయకుండా విజ్ఞతతో ఓటు వేయాలి.ఎన్డీఏ కూటమి అభ్యర్థులు డా??చదలవాడ అరవింద బాబును గెలిపించి అసెంబ్లీకి,లావు శ్రీకృష్ణ దేవరాయలను పార్లమెంటుకు పంపించడానికి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని అభ్యర్థించారు.కూటమి నాయకుల్ని అఖండ మెజార్టీతో గెలిపించి..జగన్ రెడ్డి అరాచక పాలన నుండి రాష్ట్రాన్ని,నియోజకవర్గాన్ని కాపాడాలని నల్లపాటి రామచంద్రప్రసాద్,సీనియర్ నాయకులు లాం కోటేశ్వరరావు తెలియజేశారు.

## నిన్నటితో ముగిసిన ప్రచార పర్వం

మాచర్ల మేజర్‌న్యూస్‌: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల ప్రచారం నిన్నటితో ముగిసింది.మార్చి 16న ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుండి రెండు ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ప్రారంభించారు. ఏప్రిల్ 18న విడుదలైన ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం ప్రచారం ముమ్మరం చేసి అటు వైసిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, టిడిపి కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. వారితో పాటుగా వారి సతీమణులు కూడా ప్రచారంలో ఫోటాపోటీగా దూసుకుపోయారు. అదేవిధంగా వారికి మద్దతుగా ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు కూడా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల 6వ తేదీన మాచర్లలో ప్రచారం నిర్వహించగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తేదీన మాచర్లలో ప్రచారం నిర్వహించేందుకు తేదీ ఖరారు చేసుకుని చివరి నిమిషంలో ఆయన పర్యటన రద్దయింది. చివరగా మాచర్లలో 11 తారీఖు సాయంత్రం వైఎస్ఆర్సిపి అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి భారీ ర్యాలీతో తన ప్రచారాన్ని ముగించారు.

## ముఖ్యమంత్రి ఆర్థిక నేరగాడు కావడం వల్లనే ఇలాంటి చట్టాలు వస్తాయి

### జూలకంటి బ్రహ్మారెడ్డి



మాచర్ల మేజర్‌న్యూస్‌: రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థిక నేరగాడు అయితే ఇలాంటి ప్రజా వ్యతిరేక చట్టాలే వస్తాయని ఎన్డిఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శనివారం మాచర్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టానికి సంబంధించిన ప్రతులను చించి వేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలో రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం రద్దు చేస్తామన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ లోప భూయిష్టంగా ఉందంటూ అనేకమంది న్యాయ కోవిదులు ఆందోళనలు చేసినప్పటికీ అవేమీ పట్టించుకోకుండా ప్రజల భూములను దోచుకునేందుకే ఈ చట్టాన్ని అమలులోకి తెచ్చారని అన్నారు. మరోసారి ఆర్థిక నేరగాడు ముఖ్యమంత్రి అయితే అమరావతిలోని సచివాలయాలు విజయవాడలోని పార్కులు ఏ విధంగా తనఖా పెట్టారో ప్రజల భూములు కూడా తాకట్టు పెడతారని అన్నారు.కనుక ప్రజలు ఆలోచించి మంచి ప్రభుత్వాన్ని కోరుకోవాలని అన్నారు.చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా కాకుండా ప్రజలు మేలుకోవాలన్నారు.రాష్ట్రంలోని ప్రజల స్థిర చర ఆస్తులు సైతం కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన గుర్తు చేశారు.

## సత్తెనపల్లి దశదిశ మారుస్తా

### కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: మీలో ఒక్కడిని, మీ వెంట నడుస్తూ మిమ్మల్ని నడిపించే వాడిని, నమ్మి ఓటెయ్యండి..మనం అందరం కలిసి గత ఐదేళ్లుగా అభివృద్ధికి దూరమైన సత్తెనపల్లిని అభివృద్ధి చేసుకుందామని,సత్తెనపల్లి దశదిశ మారుస్తా అని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు.శనివారం పట్టణంలో కన్నా జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.నేనేంటో 35ఏళ్లుగా మీకు తెలుసు, మీ కుటుంబ సభ్యుడిలా నన్ను ఆదరించండి, మీ కష్టసుఖాల్లో నేను ఉంటా అని కన్నా లక్ష్మీనారాయణ విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగే పోలింగ్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోండి,సైకిల్ గుర్తుపై ఓటు వేసి నన్ను ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను గెలిపించండి అని కోరారు.

# కష్టమొస్తే అండగా నిలబడే భాష్యం ప్రవీణ్‌ను గెలిపించండి





**జిడిసిసి మాజీ డైరెక్టర్ వరప్రసాద్**
**– సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులవుతున్న నియోజకవర్గ ప్రజలు**
**– మా నమ్మకం నీవే ప్రవీణ్ అన్న**

పెదకూరపాడు మేజర్‌న్యూస్: భారతదేశమంటే భిన్నత్వంలో ఏకత్వం అని వరప్రసాద్ అన్నారు కుల మతం చూసి ఓటు వేయడం మూర?త్వమని ఆయన అన్నారు పెదకూరపాడు లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి తిరుగుతూ బ్యాలెట్ నమూనా మీద సైకిల్ గుర్తుకు ఓటు వేసే విధానం గురించి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంచి పథకాల గురించి వివరిస్తున్న జిడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్ కష్టమొస్తే అండగా నిలబడే భాష్యం ప్రవీణ్‌కు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు.నియోజకవర్గంలో వెంటాడుతున్న సాగు తాగు నీరు డ్రైనేజీ రోడ్ల సమస్యల నుండి బయట పడాలంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు నరసరావుపేట పార్లమెంటులో లావు శ్రీకృష్ణదేవరాయలను నియోజకవర్గంలో భాష్యం ప్రవీణ్‌కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

ఏ సమస్య వచ్చినా ఒక ఫోన్ కాల్ చేస్తే మనందరికీ అండగా ఉండే వ్యక్తి భాష్యం ప్రవీణ్ అని అలాంటి వ్యక్తిని మనం గెలిపించుకోవాలని అన్నారు.

# సంక్షేమ పథకాలు రావాలంటే జగన్ అన్న రావాలి : కౌన్సిలర్ బాలస్వామి



పిడుగురాళ్ల మేజర్‌న్యూస్: పిడుగురాళ్ల పట్టణంలో ఎన్నికల ప్రచారం భాగంగా 19వ వార్డు కౌన్సిలర్ నేలటూరి బాల స్వామి జగనన్న సంక్షేమ పథకాలు వివరిస్తూ కాసు మహేష్ రెడ్డి చేసిన అభివృద్ధి గురించి వార్డు ప్రజలకు తెలియ జేయడం జరిగింది. గడపగడపకు తిరుగుతూ మీ అమూల్యమైన ఓటుని ఫ్యాను గుర్తుకు వేసి అఖండ మెజారిటీతో జగన్ మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అఖండ మెజారిటీతో ఓటేసి గెలిపించవలసిందిగా ప్రార్థించారు. ఎన్నికల బ్యాలెట్ నమూనాను ప్రతి ఒక్కరికి అందజేస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించవలసినదిగా కోరారు. మరియు ఈవీఎం మిషన్ గడపగడపకు తీసుకువెళ్లి ఎలా ఓటును వెయ్యాలో ప్రజలకి డెమో ఈవీఎం మిషను చూపించి ప్రతి ఒక్కరు ఒకటవ నెంబర్ ఫ్యాన్ గుర్తు పై ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ఒకటో నెంబర్ ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రార్థించుచున్నాము.

ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ నేలటూరి బాల స్వామి, ప్రసన్న కుమార్, చింత శ్రీను, దోప్పలపూడి శౌరియ్య, యోగయ్య, పనితి ప్రసాద్, కొమ్మ రతన్ రాజు, కొమ్మ మోషే, కొమ్మ విజయ్, గేరా సాగర్ బాబు, నేలటూరి మరియదాసు, నేలటూరి సుసంతరావు, నేలటూరి అజయ్, దోప్పలపూడి ప్రమోద్, షేక్ మౌలాలి, కొమ్మ రాకేష్, కొమ్మ రాజురత్నం, కొమ్మ అబ్రహం, దొప్పలపూడి ధర్మారావు, వార్డు కన్వీనర్లు, బూత్ ఇంచారజ్ లు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిఎం పదవి నుంచి రాజకీయాల నుంచి సమాజం నుంచి వెలివేయాలి : యరపతినేని



పిడుగురాళ్ల మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల అరాచక పాలనకు చరమ గీతం పాడే రోజు త్వొందరలోనే ఉందన్నారు. ముఖ్యమంత్రిగా వచ్చిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేయకుండా, వ్యవస్థల్ని నాశనం చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అన్ని అన్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత కూడా అధికారులను అడ్డం పెట్టుకొని అరాచకాలకు తెరలేపుతున్న వ్యక్తి జగన్. రాష్ట్ర ప్రజలు అసంతృప్తితో తిరుగుబాటు చేసే పరిస్థితుల్లో ఉన్నారన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పై వ్యక్తి గత విమర్శలు చేశారన్నారు. స్వంత కుటుంబ సభ్యులకు గౌరవం ఇవ్వకుండా, స్వంత చెల్లెలు షర్మిల పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెటించిన హీన చరిత్రలో జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. తల్లి శీలం ని కూడా సెంకించిన పరమ దుర్మార్గుడు. ఇటువంటి వ్యక్తి ని ముఖ్యమంత్రి పదవి నుంచి రాజకీయ ల నుంచి, సమాజం నుంచి వెలివేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అవినీతి పుత్రిక సాక్షిలో అసత్య ప్రచారాలు చేయటంలో ముందున్నారన్నారు. నీతి జాతి లేని పత్రిక సాక్షి దినపత్రిక లాండ్ టైటిలింగ్ జీవో తెచ్చి ప్రైవేట్ ఆస్తులు కూడా రక్షణ లేకుండా చేశారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు ఇవ్వకపోగా గంజాయి కు అలవాటు చేశారన్నారు. ప్రజల ఆస్తి హక్కులు హరించడానికి నువ్వు ఎవరని ప్రశ్నించారు. ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గురజాల నియోజకవర్గ ప్రజలపై ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కి ప్రేమ లేదని, సంపద పైన మాత్రమే ఉందన్నారు. నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ మాఫియా రాజ్యం ఎలుతుదన్నారు. నామీద అక్రమ మైనింగ్ కేసులు వేశారని, ఈ ఐదేళ్లలో ఎందుకు నిరూపించలేక పోయారని ప్రశ్నించారు. డబ్బు కోసం, అధికారం కోసం హత్యా రాజకీయాలు తెర లేపారన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక హత్యా రాజకీయాల కూడా తెరలేపారని అన్నారు. పరాయి వ్యక్తుల పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా పోలీసులు, రెవిన్యూ మైనింగ్ అధికారులు ఏమీ చేస్తున్నా రని ప్రశ్నించారు. నియోజకవర్గ ప్రజలకు నా స్వంత మ్యానిఫెస్టోలో ఉన్న అన్నిటినీ అమలు చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలకు ఎన్డీయే అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను. మళ్ళీ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఇన్ని సంవత్సరాలుగా నన్ను ఆదరిస్తున్న నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# GENERAL ENGLISH for All Competitive Exams

## TENSES

* Tense అనగా Time (కాలం). కాలాన్ని తెలియపరుచుటకు 3 రకాల Tenses కలవు.
  1. **Present Tense** (వర్తమానకాలం)
  2. **Past Tense** (భూతకాలం)
  3. **Future Tense** (భవిష్యత్ కాలం)
* ప్రతి Tense లో మరలా Simple, Continuous, Perfect, Perfect Continous అని 4 రకాలుగా విభజించారు. మొత్తం 12 రకాల Tenses వచ్చును.

**TENSES**

| Present Tense | Past Tense | Future Tense |
|---|---|---|
| 1. Simple Present | 5. Simple Past | 9. Simple Future |
| 2. Present Continous Tense | 6. Past Continuous Tense | 10. Future Continuous Tense |
| 3. Present Perfect Tense | 7. Past Perfect Tense | 11. Future Perfect Tense |
| 4. Present Perfect Continuous Tense | 8. Past Perfect Continuous Tense | 12. Future Perfect Continuous Tense |

* ముఖ్యంగా విద్యార్థులు English లో వెనుకబడటానికి కారణం వాక్య నిర్మాణాల (Sentence structures) పై పట్టు లేకపోవడం. Tenses structures ను బాగా సాధన చేయగలిగితే English నేర్చుకోగలను అనే ఆత్మస్థైర్యం పెరుగును. కావున Tenses structures ను ఎక్కువగా సాధన చేయగలరు.

## I. PRESENT TENSE

### 1. SIMPLE PRESENT

| Positive sentence | Negative sentence | Interrogative sentence |
|---|---|---|
| $S + V_1$ (s/es/ies) + O | $S$ + do/does + not + $V_1 + O$ | Do/Does + $S + V_1 + O$? |
| I eat a mango | I don't eat a mango | Do I eat a mango? |
| నేను మామిడి పండు తింటాను. | నేను మామిడి పండు తినను | నేను మామిడి పండు తింటానా? |

| Positive | Negative | Interrogative |
|---|---|---|
| I eat a mango | I don't eat a mango | Do I eat a mango? |
| We eat a mango | We don't eat a mango. | Do we eat a mango? |
| You eat a mango | You don't eat a mango. | Do you eat a mango? |
| He eats a mango | He doesn't eat a mango. | Does he eat a mango? |
| She eats a mango | She doesn't eat a mango. | Does she eat a mango? |
| It eats a mango | It doesn't eat a mango. | Does it eat a mango? |
| Rama eats a mango | Rama does n't eat a mango | Does Rama eat a mango? |
| They eat a mango | They don't eat a mango | Do they eat a mango? |

### STRUCTURE

**Positive sentence:** $S + V_1$ (S/es/ies) + O
నేను ప్రతి ఉదయం కాఫీ త్రాగుతాను.
I drink coffee every morning.

**Negative sentence:** $S$ + do/does + not + $V_1 + O$?
నేను ప్రతి ఉదయం కాఫీ త్రాగను.
I don't drink coffee everymorning.

**Interrogative sentence:** Do/Does + $S + V_1 + O$?
నేను ప్రతి ఉదయం కాఫీ త్రాగుతానా?
Do I drink coffee everymorning?

* **Agreement**: Subject కి verb ను జోడించుట.

| | | |
|---|---|---|
| I, we, you, they → | $V_1$ | |
| He, She, it | → | $V_1$ + s/es/ies |
| 3rd person (singular) | → | $V_1$ + s/es/ies |
| 3rd person (plural) | → | $V_1$ |

**Note:** ఈ Tense లో negative వ్రాసేటప్పుడు మాత్రం 3rd (person) singular కి does n't + $V_1$ గాను I, We, You, They లకు don't + $V_1$ గాను మారుస్తాం. Interrogative sentence లో do/does ని వాక్య ప్రారంభంలో వ్రాస్తాము.

**Explanation / వివరణ**

1) **Habitual actions:** అలవాటుగా జరిగే పనులు / మరల మరల చేసే పనులు

* ఆమె ప్రతిరోజూ స్కూల్‌కి వెళ్ళును. (Positive)
  she goes to school daily.
* ఆమె ప్రతిరోజూ స్కూల్‌కి వెళ్ళదు. (Negative)
  she doesn't go to school daily.
* ఆమె ప్రతిరోజూ స్కూల్‌కి వెళ్ళునా? (Interrogative)
  Does she go to school daily?

ఈ tense ని పరీక్షలో గుర్తుంచుటకు ఈ గుర్తులు ఉపయోగపడును.

**Indications (గుర్తులు)**

always (ఎల్లప్పుడు), often (తరచుగా), sometimes (కొన్నిసార్లు), daily (ప్రతిరోజు), everyday (ప్రతిరోజు), every morning (ప్రతి ఉదయం), frequently (తరచుగా), generally (సాధారణంగా), rarely (అరుదుగా), habitually (అలవాటుగా), normally (సాధారణంగా), naturally (సహజ సిద్ధంగా), occasionally (తరుచుగా), once a week (వారానికి ఒకసారి), once a month (నెలకొకసారి).

**Examples**

1) I ................. (drink) coffee daily. Ans: **drink**
2) She ................ (drink) coffee daily. Ans: **drinks**
3) We ................ (get) up at 6 a.m. every morning. Ans: **get**
4) He ................. (read) a newspaper every morning. Ans: **reads**
5) Gopal always ........... (come) here on Sunday. Ans: **comes**
6) We .............. (work) eight hours a day. Ans: **work**
7) I often ............... (go) on a cycle Ans: **go**
8) I usually ................ (study) hard Ans: **study**
9) I sometimes ................ (fuss) over food. Ans: **fuss**
10) She usually ................... (walk) over food. Ans: **walks**
11) I ................ (go) to college daily. Ans: **go**
12) Renuka usually ................... (see) the pictures. Ans: **sees**
13) My father ................ (drink) coffee every morning. Ans: **drinks**
14) Birds ............. (migrate) every year. Ans: **migrate**
15) Revanth often ................ (come) to our house. Ans: **comes**
16) She ............... (talk) to him daily. Ans: **talks**
17) Hari and Ravi ................. (go) to school everyday. Ans: **go**

**Note:** Subject స్థానంలో one of, each of, either of, neither of, someone, somebody, anyone, anybody, everyone, everybody, none, nobody లు ఉన్నట్లయితే వీటిని 3rd person (singular) గా భావించవలెను. కావున ఈ tense లో $V_1$ కి ప్రక్కన s/es/ies చేరుస్తాము.

1. One of the boys often ............. (call) me. Ans: **calls**
2. Someone often ................... (meet) me everyday. Ans: **meets**
3. Everyone .............. (pray) to god daily. Ans: **prays**

* కొన్ని పరీక్షలలో ఈ tense లో positive sentence ఇచ్చి దానిని negative sentence గా మార్చమని అడిగెదరు.
* **Negative structure:** $S$ + do/does + not + $V_1 + O$
* I, We, You, They కి <u>don't + $V_1$</u>, he, she, it కి <u>doesn't + $V_1$</u> గా మారుస్తాము.

1. I watch T.V. daily. → Positive
   I don't watch T.V. daily. → Negative
2. She drinks milk daily. → Positive
   She doen't drink milk daily. → Negative
3. The lake connects these cities. → Positive
   Does the lake connect these cities? → Negative

* **Change the following into negative sentences**

1) The boys play chess. A) The boys don't play chess.
2) I drink coffee daily. A) I don't drink coffee daily.
3) Latha sings sweetly. A) Latha doesn't sing sweetly.
4) Hari and Ravi play in the garden. A) Hari and Ravi don't play in the garden.
5) You write a novel. A) You don't write a novel.

* **Interogative Structure:** Do/Does + $S + V_1 + O$?



KVR Sir, Director, KVR English Academy
Dilsukh Nagar, Hyderabad Cell 9391057113

# నమ్మకు నమ్మకు ఈరేయిని... అరవిందుని విన్నపం







నరసరావుపేట మేజర్ న్యూస్ ఓటున్న మారాజులకు కోటిదండాలు... ఓటరుమహాశయులారా ఇప్పటివరకు ఎన్నికల ప్రచారంలో బాగంగా అన్నిపార్టీలనాయకులను విన్నారు.. ఉదరగొట్టే ఉపన్యాసాలు విని విసుగుచెంది ఉంటారు. కానీ ఈఒక్కరేయి అధికారపార్టీ నాయకులు చెప్పే అబద్దపు మాటలను..వారి ఇచ్చే అలివకానీ హామిలను..మభ్యపెట్టె వాగ్ధానాలను నమ్మకండి. పొరపాటున నమ్మితే మరో ఐదేళ్లపాటు మనగతి అధోగతేనని పలువురు రాజకీయవిశ్లేషకులు వాఖ్యానిస్తున్నారు. కత్తిపట్టినవాడిని రా బాసు అని..బాంబులు విసిరేవాడిని శహబాషు అని పొగిడి..తమరాజకీయ అవసరాలకు వాడుకుంటున్న ఈ అధికారపార్టీ నాయకులు ఈ వక్క రేయి ఎంతటినీచపు పనులు చేయడానికైన వెనుకాడరు.ముఖ్యంగా ఓ యువత ప్లేటు పలావుకోసమో..పెగ్గు మధ్యంకోసమో..పాకేట్ మనీ కోసమో ఈ రాత్రి అధికారపార్టీ నాయకుల సాలెగూడులో చిక్కుకుంటే మీ జీవితాలు చిక్కుల్లో పడతాయి.మీ ఉన్నతికోసం అహర్నిశలు శ్రమిస్తున్న మీ తల్లిదండ్రుల ఆశలసౌదాలు కుప్పకూలుతాయి... మనం ఎదురుపడితే మనవైపు చూసేందుకు ఇష్టపడని వారంతా ఈ వక్కరాత్రి మనల్ని అక్కునచేర్చుకుని మన అవసరాలు తీర్చుతారు..తమపబ్బం గడుపుకుని సభకు నమస్కారం అని మొఖం చాటేస్తారు.ఓటనే ఆయుధం ఉన్న ఓటరు మహాశయ విజ్ఞతతో ఆలోచించు..అధికారం ఉన్నా లేకున్న మనం ఆపదలో ఉన్నప్పుడు ఆదరించి ఆపన్న హస్తం అందించిన అందరివాడు మనలో ఒకడు డాక్టర్ అరవింద్ బాబు గురించి అరక్షణం ఆలోచించి స్థిరనిర్ణయంతో సిరా గుర్తు వేయించుకో. కులమతాలకతీతంగా అరవిందుడు చేసిన సేవలను నెమరువేసుకుని సరైన నిర్ణయం తీసుకోవాలని పలువురు వాఖ్యనిస్తున్నారు.

## బొల్లా ఇంటికి పంపబోతున్న వినుకొండ ప్రజానీకం: జీవి



వినుకొండ మేజర్న్యూస్: ప్రజల పట్ల అహంకారంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అహంకారాన్ని ప్రజలు దించబోతున్నారని వినుకొండ అసెంబ్లీ నియోజకవర్గం కోటమి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరునెలల్లో వరికపూడిశల పూర్తి చేస్తానని లేకుంటే నా మొహం కూడా చూపనని గత ఎన్నికల్లో ప్రజలకు వాగ్దానం చేసిన బ్రహ్మనాయుడు ఐదేళ్లలో మద్యం మాఫియా సాగించి ప్రతి ఊరిలో బెల్ట్ షాపులు పెట్టించి కోట్ల రూపాయలు అక్రమారజన పొందారని విమర్శించారు.పల్నాడు ప్రాంత ప్రజల త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు టిడిపి హయాంలో 640 కోట్లు నిధులు తీసుకువచ్చి టెండర్ పూర్తిచేసి పనులు ప్రారంభిస్తే రివర్స్ సెంట్రింగ్ పేరుతో వైసిపి ప్రభుత్వం పనులు ఆపివేసి ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. వినుకొండ పట్టణ శాశ్వత త్రాగునీటి సమస్య పరిష్కారానికి 161 కోట్లు నిధులు తాము తీసుకొస్తే కమిషన్లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్ తరిమివేశారని ఎద్దేవా చేశారు.బ్రహ్మనాయుడు ఓటమి భయంతో పట్టణంలో గ్రామాల్లో గొడవలు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల సజావుగా జరగకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని,కేంద్ర బలగాలను పెంచి వినుకొండలో పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ బొల్లా బ్రహ్మనాయుడు వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ గొడవలు సృష్టించేందుకు కుట్రలు గొడవలు సృష్టించేందుకు పన్నాగాలు పడుతు న్నారని, ఎక్కడ ఏ అలజడి లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఓటమి భయంతో కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని, శావల్యాపురం గుడి వద్ద టిడిపి వర్గీయులపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మీసం ఎలా చెప్పి తొడలు కొట్టి రెచ్చగొట్టడం, వినుకొండ ఆర్టిసి బస్టాండ్ వద్ద అదే పద్ధతిలో మీసం మేళవేయటం,తడగొట్టి రెచ్చగొట్టి గొడవను సృష్టించి పోలీస్ ఫైరింగ్ వరకు తీసుకువెళ్లాడని తెలిపారు.ఇలా బొల్లా అతని వర్గీయులు కవింపు చర్యలకు పాల్పడి పోలింగ్ బూత్ వద్ద గొడవలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు.వినుకొండ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వ్యక్తిగత ఆరోపణలు,విమర్శలు చేస్తూ బ్రహ్మనాయుడు చేస్తున్న కవింపు చర్యలకు పాల్పడుతున్నారని,రాష్ట్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని అదనపు బలగాల బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.బొల్లా రౌడీజానికి భయపడేది లేదని, ఇక్కడ పక్కన మల్లికార్జునరావు,జీవి ఆంజనేయులు ఉంటారని ప్రజలు భయాందోళన చెందకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# పసుపు జెండాలతో పోటెత్తిన అచ్చంపేట క్రోసూరు రోడ్డు

- –ప్రజల భూములను కాజేసేందుకే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్
- –జగన్ రెడ్డిని, శంకర్రావుని ఇంటికి పంపిద్దాం
- –టిడిపిని గెలిపించి మన భూహక్కులను కాపాడుకుందాం
- –బైకు, కారు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ అచ్చంపేట నుండి బెల్లంకొండ వరకు అడుగడుగున హారతుల పట్టిన మహిళలు
- –పెదకూరపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి భాష్యం ప్రవీణ్





పెదకూరపాడు మేజర్న్యూస్: సార్వత్రికి ఎన్నికల్లో నేడు చివరి రోజు కావడంతో టిడిపి ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అచ్చంపేట నుండి బెల్లంకొండ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దారి వెంబడి గ్రామ గ్రామాన బాణ సంచులు కాల్పుల మధ్యలో పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు బిజెపి రాష్ట్రాలతో సహా ఏ రాష్ట్రము ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలు చేయలేదన్నారు. మరి ఆ చట్టం చేయడానికి జగన్ రెడ్డి ఎందుకు తొందర పడ్డారని ప్రశ్నించారు ప్రజల భూములు కబ్జా చేసేందుకే జగన్ రెడ్డి ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చిందని రాష్ట్రంలో ల్యాండ్ టైటిలింగ్ చట్టం 2023 అక్టోబర్ 31 ఇచ్చే అమల్లోకి వచ్చినట్టు వైకాపా ప్రభుత్వం జీవో నెంబర్ 512 ను వచ్చింది. ఏపీ ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేసి దానికి చైర్పర్సన్ కమిషనర్ సభ్యులను నియమిస్తూ 2023 డిసెంబర్ 29న ఉత్తరువులిచ్చారని అని పేర్కొన్నారు. ఈ భూభక్ష చట్టంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఎన్నికల్లో ప్రజల్ని మోసం చేయడానికి ఈ చట్టాన్ని ఇంకా మార్గదర్శకాలు ఇవ్వలేదంటూ నాటకాలు ఆడుతున్నారని దేశంలో ఏ రాష్ట్రం చట్టం చేయకముందే ఇక్కడ చట్టం ఎందుకు చేశారో జగన్ సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు రాష్ట్రం ఆర్థికంగా ఉద్యోగ పరంగా అభివృద్ధి పరంగా 20 సంవత్సరాల వెనక్కి నెట్టుబడిందని ప్రజలతో పాటు విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదని అంటే చెప్పుకోలేని పరిస్థితిలో జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టి వేయబడిందని మూడు రాజ్యాలు అంటూ ప్రజలు మోసం చేసి ఐదు సంవత్సరాల కాలక్షేపం చేశారని జగన్ చెప్పిన జాబు క్యాలెండర్ ఎక్కడికి వెళ్లిందని గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వం ఏ శాఖ ద్వారా ప్రభుత్వ కార్యాలయం పూర్తి చేసిందో నిరుద్యోగులకు చదువుకున్న యువతకు తెలుసు అని కనుక జాబు రావాలంటే బాబు ప్రభుత్వం రావాలని దీని దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ కూడా సమ న్యాయం జరిగేలా చూస్తామని ముఖ్యంగా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్రంలో నెలకొన్న అని చెప్పి పరిస్థితుల నుండి సుస్థిర పరిస్థితులు నెలకొనడానికి ముందు ముందుకెళ్లతామనీ ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ అన్నారు గ్రామాల్లో ఉన్న సమస్యలపై భాష్యం కు పూర్తి అవగాహన ఉందని గెలిచిన వెంటనే ప్రతి ఒక్క ఎకరానికి సాగునీరు తాగునీరు పాడైపోయిన రహదారులను వంతెనలను నేర్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కూటమి అభ్యర్థులుగా భాష్యం ప్రవీణ్ పోటీ చేస్తున్న పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న లావు శ్రీకృష్ణదేవరాయలు ఇద్దరికీ కూడా ప్రజల తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి గెలిపించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.